# ఘనంగా సీతక్క పుట్టినరోజు వేడుకలు



3

keratam.in

కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

సోమవారం, 10 జూలై 2023 08

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల

# పరిష్కారానికి కృషి చేస్తా

- విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తా
- కోల్ బెల్ట్‌లో ఉన్న ఎమ్మెల్యేలు అందరికి ఇవ్వమని తెలియజేస్తా
- కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- టీబిజికేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వనమాకు వినతి



**శామ్, జూలై09(కెరటం ప్రతినిధి)**

కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం వారి ఆధ్వర్యంలో టీబిజికేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ అధ్యక్షత కోల్ బెల్టో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వము జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లిస్తూ విదంగా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కూడా అదే పని చేస్తున్నారని, కాబట్టి సింగరేణి యాజమాన్యం జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అందరికీ వైద్య సౌకర్యం కల్పించాలని, పండుగ పూట డ్యూటీలు చేయాల్సి వస్తే మూడు మాస్టర్లు ఇవ్వాలని ఆదివారం డ్యూటీ చేస్తే వేతనంతో కూడిన సెలవు దినం ఇవ్వాలని సింగరేణి ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్ ఇప్పించాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుని కలిసి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి వ్యాప్తంగా ఉన్న 32 వేల మంది వారికి చాలీచాలని జీతాలతో దూర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు అని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని సి అండ్ ఎండి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే విధంగా కొల్ బెల్ట్‌లో ఉన్న ఎమ్మెల్యేలు అందరికి ఇవ్వమని చెప్పడం జరిగింది. కొల్ బెల్ట్ లో ఉన్న ఎమ్మెల్యేలు అందరం ఈ విషయాన్నీ ముఖ్యమంత్రిదృష్టికి తీసుకెళ్లి ఈ విషయాన్నీ తెలియచేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గుడెల్లి యాకయ్య, టిబిజికెఎస్ లెవెన్ మెంబెర్ కమీటి సభ్యులు కాపుకృష్ణ, బీఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, ట్రెజరర్ జాటోత్ అనిల్, భాష, బోయిన రవి, జయంతు, షకీల్ పాషా, చిన్ని, అవినాష్, వెంకటేష్, లక్ష్మయ్య, నాగుల్, కిషన్ మీరా, శ్రీను, స్వామి, లత, పద్మ, రాంబాయి, కళావతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.






## డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌తో సమావేశమైన

# కిర్గిస్థాన్ ఉప ప్రధాని

- హాజరైన ఐటి కార్యదర్శి జయేష్ రంజన్, టి-హబ్ ఉన్నతాధికారులు
- ఉన్నతస్థాయి సమావేశానికి అవసరమైన సహకారం అందించిన హైదరాబాద్‌లోని కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్
- పరస్పర అవకాశాల అన్వేషణకై సహకరించుకోనున్న కిర్గిజ్ రిపబ్లిక్ మరియు తెలంగాణ ప్రభుత్వం





2

## ప్రశ్నించే వారికే

# పట్టం కట్టాలి

- యువత రాజకీయాల్లోకి రావాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

## గ్రామ పంచాయతీ సిబ్బందిని

# పర్మినెంట్ చేయాలి

టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



2

## గ్రామ పంచాయతీ సిబ్బందిని
# పర్మినెంట్ చేయాలి

### టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

శామ్, జూలై09(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గం సుజాత నగర్ మండలం గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జిఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయితీలలో 50,000 మంది పంచాయితీ సిబ్బంది చేస్తున్నారని పేర్కొన్నారు.



వీరిలో పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్ల, డ్రైవర్లు, కారుబర్లు, బిల్ కలెక్టర్లు తదితర కేటగిరీలలో నర్సులు వైకుంఠదమము, పర్కులో ఆఫీస్ నిర్వహణలో విధులు నిర్వహిస్తున్నారు, గత 20-30 సం"పనులు చేస్తున్నప్పటికీ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయలేదు, పని భద్రత, వేతనాలు పెంపు అన్ని అమలు చేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో:తాళ్లూరి శ్రీనివాసరావు, ఎల్డిఎం అశ్వారావుపేట కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కొండం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

### మద్దతు తెలిపిన బిఎస్పి నాయకులు

శామ్, జూలై09(కెరటం ప్రతినిధి)

ఇల్లందు మండల కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ నాయక్ మాట్లాడుతూ మన ఇంట్లో, మన వీధులలో చెత్తాచెదారాన్ని తీసే మన కార్మిక సోదర, సోదరీమణులు సోదరులు చేస్తున్న సమ్మె న్యాయ పోరాటమైన సమ్మె అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం 19,500 కల్పించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శిగా నియమించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30





వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు పరచాలని, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, మహిళలకు ప్రెగ్నెన్సీ సెలవులు కల్పించాలన్నారు. ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవి, వారి ఈ న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని బాగాలేదని ధ్వజమెత్తారు. కార్మికులు అందరూ సంఘటితమై మన హక్కులను మనం సంపాదించుకోవాలని, కార్మికులు ఏ కార్యక్రమం చేసిన మీతో కలిసి నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాయల శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి లెతాకుల కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు తచ్చోడీ సత్యనారాయణ దొర, లోకేష్, నరేష్ మరియు పారిశుధ్య కార్మికుల నాయకులు తొగరా సామిల్ ఇల్లందు మండల చైర్మన్, జటంగి వెంకన్న జిల్లా కోన్వీనర్, మోహన్ రావు కార్యక్రమాధ్యక్షులు, రాధాకృష్ణ, నరసింహారావు, కిరణ్ కుమార్ గోపి జెఏసి సభ్యులు పాల్గొన్నారు.



## పలు పోస్ట్ల భర్తీకి రాత పరీక్ష

శామ్, జూలై09(కెరటం ప్రతినిధి)

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ కెమిస్ట్/ జూనియర్ టెక్నికల్ ఇన్స్పెక్టర్ టి అండ్ ఎస్ గ్రేడ్ -డి పోస్ట్లను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. 20' ఖాళీలకు గాను అర్హులయిన '492' అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '426' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె.బసవయ్య పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్సి కె.బసవయ్య, జిఎం సెక్యూరిటీ బి.ఆర్.దీక్షితులు, డిజిఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, డిజిఎం విజిలెన్స్ విఎన్విఎస్ఆర్. శాస్త్రి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.





# ప్రశ్నించే వారికే పట్టం కట్టాలి

- యువత రాజకీయాల్లోకీ రావాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

శామ్, జూలై09(కెరటం ప్రతినిధి)

ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించే వారికే పట్టం కట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం బూడిదగడ్డ బస్తీ 2వ వార్డులో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో, పనిచేసే స్థానికుడిని ఎన్నికల్లో ఎన్నుకోవాలి కోరారు.యువత రాజకీయాల్లోకి రావాలని డెభై ఐదు ఎండ్ల స్వాతంత్ర దేశంలో అవినీతి పేరుకుపోయిందని దాన్ని అంతమొందిచాలని అక్రమార్కులు,అవినీతి పరులు అడ్డదారిలో సంపాదించిన సొమ్ముతో రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని, ఎన్నికలకు ఆర్నెల్ల ముందు డబ్బు సంచులతో ఊర్లలో మకాం వేసి ఓట్లకు డబ్బు పంపిణీ చేసి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని అటువంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు.జిల్లా కేంద్రంలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఉందని దాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,వంగా రవిశంకర్,పోలే కనకరాజు,మాలోత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సీతక్క పుట్టినరోజు వేడుకలు

**శామ్, జూలై09(కెరటం ప్రతినిధి)**

పేద ప్రజల గుండెచప్పుడు, అడవి బిడ్డల ఆశ దీపం, ములుగు యం యల్ ఏ, జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానసరి అనసూర్య అలియాస్ (సీతక్క) పుట్టినరోజు వేడుకలు అశ్వారావుపేట అమ్మాసేవాసదానం వృద్ధాశ్రమంలో ఎంపీటీసీ -1 వేముల భారతి ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని మండల నాయకులు మొగళ్లపు చెన్నకేశవ రావు, జూపల్లి రమేష్, నిజయోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, ఎంపీటీసీలు తిరుమల మిండ హరిబాబు, కేక్ కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలియ జేశారు, అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి పాలు పండ్లు పంచి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల భారతి మాట్లాడుతూ అడవి



నుండి అమెరికా వరకు సీతక్క వ్యక్తిత్వం ప్రజ్వలించి నేడు తానా సభల్లో అరుదైనా సత్కారం అందుకొనే మహోన్నత స్థాయికి సీతక్క ఎదగడం ఆమె దయ గుణనికే సాధ్యమన్నారు. రానున్న రోజుల్లో ఎందరో రాజకీయ నాయకులు సీతక్క మార్గంలో నడచి ప్రజల మనస్సులో స్థానం సంపాదించాలని అన్నారు. ఇదే వేదికగా అశ్వారావుపేట ప్రజల తరుపున శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు అంకత మల్లికార్జున రావు, ప్రమోద్, ఉదయ్, దండబత్తుల నరేష్, రమేష్, వెంకన్న బాబు, బద్దె చిట్టీయ, కర్నాటి నాగేశ్వరావు, శేఖర్, మోర్ల వెంకన్న, మోహన్, మహిళా నాయకులు రమాదేవి, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.






## డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌తో
# సమావేశమైన కిర్గిస్థాన్ ఉప ప్రధాని

- హాజరైన ఐటి కార్యదర్శి జయేష్ రంజన్, టి-హబ్ ఉన్నతాధికారులు
- ఉన్నతస్థాయి సమావేశానికి అవసరమైన సహకరం అందించిన హైదరాబాద్‌లోని కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్
- పరస్పర అవకాశాల అన్వేషణకై సహకరించుకోనున్న కిర్గిజ్ రిపబ్లిక్ మరియు తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, జూలై09(కెరటం ప్రతినిధి)

ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి కిర్గిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, ఎడిల్ బ్కెసలోవ్ తన హైదరాబాదు పర్యటనలో భాగంగా ఈరోజు టి-హబ్‌ను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వ ఐ అండ్ సి, ఐటి విభాగాల ముఖ్య కార్యదర్శి, జయేష్ రంజన్, ఐఎఎస్, టీ-హబ్, సీఈఓ, శ్రీనివాసరావు మహంకాళి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), సీఈఓ, శ్రీకాంత్ సిన్హా, టి-హబ్ లతో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం సమావేశం కావడంలో హైదరాబాద్‌లో కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ మీర్ నాసిర్ అలీ ఖాన్ తన సహాయ సహకారాలు అందించారు. టాస్క్ ద్వారా జరుగుతున్న కృషి గురించి సందర్శించిన ప్రతినిధి బృందానికి ఈ సందర్భంగా సవివరమైన ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ సాయంత్రం కిర్గిస్థాన్ ఉప ప్రధాన మంత్రి, ఎడిల్ బ్కెసలోవ్ గౌరవార్థం ఒక విందును ఏర్పాటు చేశారు, ఈ విందుకు రిపబ్లిక్ ఆఫ్ టర్కీ, కాన్సుల్ జనరల్, ఓర్హాన్ యల్మాన్ బీ హైదరాబాద్‌లో ఇరాన్ కాన్సుల్ జనరల్, మహది షహరోకి బీ ఆర్‌పీఓ, భారత ప్రభుత్వ ఎమ్ఈఏ బ్రాంచ్ సెక్రటేరియట్ హెడ్, దాసరి బాలయ్య, టై (ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్), ప్రెసిడెంట్, రషీదా అడెన్వాలా తదితరులు హాజరైనారు. కిర్గిస్థాన్ ఉప ప్రధాన మంత్రితో కూడిన ఉన్నత-స్థాయి ప్రతినిధి బృందంలో ఆరోగ్య ఉప మంత్రి ఉలాన్ సదికోవ్ బీ కిర్గిజ్ రిపబ్లిక్, ప్రెసిడెన్షియల్ అడ్మినిస్ట్రేషన్ ఫారిన్ పాలసీ డిపార్ట్‌మెంట్ నిపుణుడు, ఐకెరిమ్ ఒరోజలీవా బీ కిర్గిజ్ రిపబ్లిక్ క్యాబినెట్ ఆఫ్ మినిస్టర్స్ డిప్యూటీ ఛైర్మన్‌కు అసిస్టెంట్, అజిరెట్ జాలీవ్ బీ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలోని కిర్గిజ్ రిపబ్లిక్, రాయబార కార్యాలయం కౌన్సెలర్ అజామత్ సీదిబలీవ్, కజకిస్తాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖలో సీనియర్ నిపుణుడు రనార్ యెర్గాలియేవా తదితరులు ఉన్నారు.

# జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం

**ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యత ఏమిటి ?**



ప్రస్తుత ప్రపంచ జనాభా 8 బిలియన్లు (800 కోట్లు) మరియు భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఇప్పటికే రికార్డుల కెక్కింది. ప్రపంచ జనాభా దినోత్సవం మొత్తం ప్రపంచానికి మరీ ముఖ్యంగా భారతదేశం వంటి అధిక జనాభా మరియు జనసాంద్రత కలిగిన దేశానికి ముఖ్యమైన రోజు. కొంతమందికి దీని గురించి తెలుసు మరియు మనం ఈ ప్రత్యేక రోజును విద్యా సంస్థలలో ఒక ఈవెంట్‌గా దీనిని ఒక సెలవు దినంగా మార్చాలి మరియు భారీ ప్రకటనల ద్వారా సామాన్య ప్రజానీకం దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా చేయాలి.

**ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క సంక్షిప్త చరిత్ర**

ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 11న జరుపుకునే ఒక వార్షిక కార్యక్రమం. ప్రపంచ జనాభా సమస్యల గురించి అవగాహన పెంచడానికి మరియు జనాభా సంబంధిత ఆందోళనల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి 1989లో ఐక్యరాజ్యసమితిచే ప్రారంభించబడిరది. జనాభాకు సంబంధించినటువంటి జనాభా, కుటుంబ నియంత్రణ, పునరుత్పత్తి ఆరోగ్యం మరియు స్థిరమైన అభివృద్ధి వంటి వివిధ అంశాలపై దృష్టి సారించడానికి ప్రపంచ జనాభా దినోత్సవం ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. సంతోషకరమైన మరియు చిన్న కుటుంబం కలిగి ఉండేలా మనం ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రతి ప్రాథమిక వనరు కోసం విపరీతంగా పోటీపడే వారి సంఖ్య తగ్గనంత వరకు పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యం కాదు.

**- డాక్టర్ జె అనీష్ ఆనంద్**
**కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్, అపోలో హాస్పిటల్స్, జూబ్లీ హిల్స్.**